దిన చర్యలా హౌస్ అరెస్టులు

- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు
- గులాబీశ్రేణుల అక్రమ అరెస్టులు

గట్టు, సెప్టెంబర్ 19: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హౌస్ అరెస్టులు దినచర్యగా మారాయని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు విమర్శించారు. షరతులు లేని రుణమాఫీ డిమాండ్‌తో రైతులు చలో ప్రజాభవ న్‌కు పిలుపునిచ్చిన నేప థ్యంలో హన్మంతును గట్టు పోలీసులు బుధవారం రాత్రి హౌస్ అరెస్ట్ చేశారు. అదేవి ధంగా బీఆర్ఎస్ నాయకులు రామునాయుడు, వెంక టేశ్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బాసు హన్మంతు మాట్లాడుతూ.. రుణమాఫీ అమలులో ప్రభుత్వం ఘోరంగా విఫల మైందన్నారు. సగం మంది రైతులకు కూడా రుణమాఫీ అంద లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతలు చెప్పేదొకటి చేసేదొకటి అన్న చందంగా తయారైందని ఆరోపించారు.

పోలీసుల అదుపులో బీఆర్ఎస్వీ నేత కుర్వ పల్లయ్య

అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నాయకులతో పోలీసులు

ప్రజాపాలనంటే అక్రమ అరెస్టులేనా?

అయిజ, సెప్టెంబర్19 : రైతులందరికీ రుణమాఫీ చేయాలని ప్రజా భవన్ ముట్టడికి వెళ్తారనే సమాచారంతో బీఆర్ఎస్వీ జిల్లా నేత కుర్వ పల్లయ్యను అయిజ పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అరెస్టులతో ప్రజా పాలనను కొనసా గించలేరన్నారు. రైతుల సమస్యల పరిష్కారినికి అవసరమైతే నిరాహార దీక్షకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.

హన్మంతును హౌస్ అరెస్ట్ చేస్తున్న గట్టు పోలీసులు

బీఆర్ఎస్ మండల నాయకుల అరెస్ట్

ధరూరు, సెప్టెంబర్ 19: రైతు రుణమాఫీపై ప్రజా భవన్ ముట్టడికి బీఆర్ఎస్ పిలుపునివ్వగా.. ముందస్తుగా గ్రామాల్లో పార్టీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్ నాయుడు, అబ్రహంను బుధవారం రాత్రి పోలీసులు హౌస్ అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. గురువారం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. రైతులందరికీ రుణమాఫీ చేస్తామని సర్కారు మొండిచేయి చూపి, ప్రజల గొంతుకగా ప్రశ్నించే మమ్మల్ని అక్రమ అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

దిలీప్‌రెడ్డిని పరామర్శిస్తున్న నిరంజన్‌రెడ్డి

పెబ్బేరు, సెప్టెంబర్ 19: బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్‌కుమార్‌రెడ్డిని గురువారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పరామర్శించారు. గుండెపో టుకు గురైన ఆయన హైదరాబా ద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న నిరంజన్‌రెడ్డి బాధితుడిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యులతో మాట్లాడి మెరు గైన చికిత్స అందించాలని కోరారు. ఆయన కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు.

గణ నాథుడికి ప్రత్యేక పూజలు

గణనాథుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జీఎమ్మార్‌తో నాయకులు

కొత్తకోట,సెప్టెంబర్19: గణేశ్ ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని నాలుగో వార్డులో కాంగ్రెస్ నాయకులు జేసీబీ రాములు ఆధ్వర్యంలో గురువారం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పాల్గొని గణనా థుడికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మదనా పురం మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రశాంత్, బీచుపల్లి యాదవ్, ఎల్లంపల్లి, నరేందర్ రెడ్డి నరేందర్ సాగర్, పెంటన్న యాదవ్, రాములు యాదవ్, అంజన్నయాదవ్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

- జెడ్పీ సీఈవో లక్ష్మీకాంతమ్మ

మానవపాడు, సెప్టెంబర్ 19 : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోవడంపై కస్తూర్బాగాంధీ సిబ్బందిపై జెడ్పీ సీఈవో లక్ష్మీకాంతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను జెడ్పీ సీఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులకు బోధన ఏ విధంగా సాగు తుందని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వంటగది అపరిశుభ్రంగా ఉండడంతో మీ ఇంట్లో కూడా ఇలాగే వంటలు చేస్తారా అంటూ మండిపడ్డారు. గుడ్డు, పెరుగు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్య మైన భోజనం అందించాలని ఆదేశించారు. సరిపడా గదులు లేవని, తాగునీటి సమస్య ఉందని సీఈవోకు సిబ్బంది విన్నవించారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

వనపర్తి డిపోలో డిమాండ్స్ డేను నిర్వహిస్తున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ నేతలు

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 19: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడ రేషన్ డిపో సహాయ కార్యదర్శి కృష్ణయ్య కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని డిపోలో ఎస్‌డ బ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో డిమాండ్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. ఆర్టీసీకి ప్రభుత్వం నిధులు ఇచ్చి రూ.3వేల కొత్త బస్సులను కొనాలని, ఆర్టీ సీకి నెలకు రూ.430 కోట్లు రీయింబర్స్ చేయాలని, పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌ల్లో రూట్ సర్వే చేసి రన్నింగ్ టైం ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల్లో ఉన్న ఖాళీలను రెగ్యూలర్ ప్రాతిపదికన నియామకాలు జరపాలని, ప్రస్తుతం ఇస్తున్న కండెక్టర్, డ్రైవర్ల టీమ్‌లో రోజుకొక టెక్నాలజీకి అనుగు ణంగా అవసరమైన మార్పులు చేయాలన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా అక్రమంగా, అన్యాయంగా తనిఖీ వారు రాసినటువంటి కేసులను సానుభూతితో కార్మికులకు లిఫ్ట్ చేయాలని, కార్మికోద్యమంపై అంక్షలు ఎత్తి వేసి ఆర్టీ సీలో ఎన్నికలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ ఉపా ధ్యక్షుడు గోవర్ధన్, నేతలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ అందజేత

మైక్‌సెట్‌ను అందించిన పూర్వ విద్యార్థినులు

ఆత్మకూరు, సెప్టెంబర్ 19: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నతపా ఠశాలకు పూర్వ విద్యార్థినులు మైక్‌సెట్ వితరణ చేశారు. తాము చదువుకున్న పాఠశాలకు సహాయం చేయాలనే సదుద్దేశంతో 1982-83 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థినులు డిజిటల్ మైక్రో స్కోప్, యాంపిల్ ఫైర్, మెక్‌సె ట్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆ బ్యాచ్‌కు చెందిన ముఖ్యులు పాఠశాలను సందర్శించి తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం ఎంఈవో భాస్కర్ సింగ్ సమ క్షంలో జీహె చ్‌ఎం బాలరాజుకు మైక్‌సె ట్‌ను అందించారు. రూ.50 వేలు విలువచేసే ఆధునిక మైక్‌సె ట్‌ను పాఠశాలకు అందించడంపై జీహె చ్‌ఎం సంతోషం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రియా జుద్దీన్, పూర్వ విద్యార్థినులు అనురాధ, అనిత, గీతారాణి, నిర్మల, ఖమర్ సుల్తాన, ఖమర్ ఉన్నిసా, రేణుక, తారాదేవి, తిరుపతమ్మ, ఉత్తు బాబు, విజయలక్ష్మి, వెంకటరమణకుమారి, సత్యమ్మ తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీలో సీమంతాలు, అన్నప్రాసన

బిజ్వారంలో సీమంతాలు నిర్వహిస్తున్న సిబ్బంది

మల్దకల్, సెప్టెంబర్ 19: మండలంలోని బిజ్వారం అంగ న్‌వాడీ సెంటర్లలో గురువారం పోషణ్‌మాసంలో భాగంగా గర్భిణులకు సీమం తాలు, చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమాలు నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీవో నాగరాణి హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు అంగ న్‌వాడీ కేంద్రాల్లోనే భోజనం చేయాలని, ఐదేండ్ల చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉంచాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్య క్రమం తోపాటు సీమం తాల కార్య క్రమాలు నిర్వహించారు. కార్య క్రమంలో టీచర్లు వరలక్ష్మి, పార్వతమ్మ, లక్ష్మీదేవి, అనంతమ్మతోపాటు ఏఎ న్‌ఎం అజుబా, కార్యదర్శి రవితేజ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

- జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, సెప్టెంబర్ 19: ప్రజలకు మెరు గైన వైద్య సేవలు అందిం చడమే లక్ష్యంగా వైద్యులు, దవాఖాన సిబ్బంది, మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు పని చేయాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో గర్భిణుల ఆరోగ్యం, వైద్య సేవల మెరుగుదల జిల్లా వైద్యక ళాశాల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వ హించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతిప్రా థమిక ఆరోగ్య కేంద్రంలో ఒక వైద్యా ధికారి తప్పనిసరిగా ఉండాలన్నారు. హైరిస్క్ గర్భిణులను గుర్తించి ఎటువంటి మర ణాలు సంభవించక ముందే వారికి నైపుణ్యంగా వైద్య సేవలు అందించాలన్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటి కప్పుడు పర్య వేక్షించాలన్నారు. గర్భిణులకు వారి ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగా హన కల్పించాలన్నారు. జిల్లా వైద్యా ధికారి, ప్రోగ్రాం అధికారి తరచూ క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లాలన్నారు. జిల్లా దవా ఖానలో అవసరమైన సిబ్బంది తోపాటు పరికరాలు, పర్యవేక్షణకు సంబంధం చిన అంశాలను నివేదిక రూపంలో అందజేయాలని దవా ఖాన సూపరింటెండెంట్‌కు ఆదేశించారు. రోగులను ఇతర జిల్లా దవాఖానలకు తరలించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలోని దవాఖానలో రోగులకు అవసర మైన అన్ని వైద్య సదుపాయాలు అందించాలని ఆదేశించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు మానసిక ఆరోగ్య సమస్యలపై అవగా హన పెంచుతూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప, సూపరింటెం డెంట్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

బాధిత కుటుంబానికి మిత్రుల సాయం

అలం పుర్, సెప్టెంబర్ 19: పట్ట ణంలోని డ్రైవర్ జాఫర్ అనా రోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుం బానికి లైట్‌మోటార్ వెహికిల్ అసోసియేషన్ సభ్యులు, డ్రైవర్లు చందాల రూపంలో పోగు చేసిన రూ.10,800లను అందజేశారు. కార్యక్రమంలో దేవదాసు, రాజు, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ సునీల్, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి

అలం పుర్, సెప్టెంబర్ 19: ప్రతిఒక్కరు వ్యక్తిగత పరి శుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని ఏపీఎం ప్రవీణ అన్నారు. గురువారం మండలంలోని భీమవరంలో స్వచ్ఛతా హీసేవ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై వివరించారు. అనంతరం వీధిరోడ్లు శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది సీసీ సునంద, కార్యదర్శి మహేశ్, అంగన్‌వాడీ టీచర్ నర్మద, వీవోఏ సుధాకర్‌నాయుడు పాల్గొన్నారు.

రాయితీ గ్యాస్ సిలిండర్ల ప్రొసీడింగ్స్ అందజేత

ఆరు గ్యారెం టీల్లో భాగంగా రాయితీకి అర్హులైన గ్రామస్తులకు ప్రొసీడింగ్స్ పంచాయతీ కార్యదర్శి మహేశ్ అందజేశారు. గ్రామంలో మొత్తం 650మందికి పైగా ఉండగా.. వారిలో కేవలం 330 మందికి మాత్రమే గ్యాస్ సిలిండర్ రాయితీ ప్రొసీడింగ్స్ అంద జేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు డీలర్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేత

వడ్డేపల్లి, సెప్టెంబర్ 19: మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ధ్రువపత్రాలను ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, రేషన్‌డీలర్లు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అర్హులకు అందజేశారు. కొంకలలో 740 ధ్రువపత్రాలు మంజూర య్యాయని నాయకుడు నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరిత, మాజీ సర్పంచ్ బతుకన్న, బడేసాబ్, ఖాజన్న, డీలర్ కోటీశ్వర్‌గౌడ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో మందిరం దగ్ధం

కేటీదొడ్డి, సెప్టెంబర్ 19: షార్ట్ సర్క్యూట్‌తో గుడిసెతో నిర్మించిన శాంతిస్వామి మందిరం దగ్ధమైన ఘటన మండలంలోని ఇర్కిచే డులో గురువారం సాయంత్రం చోటుచేసుకున్నది. ఇర్కిచేడు శివారులో గ్రామానికి చెందిన శాంతి స్వామి మఠం ఏర్పాటు చేసుకున్నారు. మఠానికి వచ్చే ప్రజలకు ఆధ్యాత్మికత, ప్రవ చనాలు బోధించేవారు. షార్ట్‌సర్క్యూట్ కావడంతో మఠం తోపాటు వంట సామగ్రి, విలువైన వస్తువులు దగ్ధమ య్యాయి. అప్రమత్తమైన నిర్వాహకులు మంటలార్పేం దుకు యత్నించారు. ఘటనా స్థలికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేశారు.

సెల్‌ఫోన్లు అందజేసిన ఎస్సై

గోపాల్‌పేట, సెప్టెంబర్ 19: రేవల్లి మండలంలోని కొత్త బండరివాపాకులకు చెందిన రామకృష్ణ, చెన్నారం గ్రామానికి చెందిన శివ తమ సెల్ ఫోన్లు పోగొ ట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసునమోదు చేసిన పోలీసులు, సాంకేతిక పరి జ్ఞానంతో పోగొ ట్టుకున్న సెల్‌ఫోన్లను రికవరీ చేశారు. సెల్‌ఫోన్లను గురువారం పోలీస్ స్టేషన్‌లో బాధితులకు అంద జేసినట్లు ఎస్సై రాము తెలిపారు.

లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుషా

గద్వాల అర్బన్, సెప్టెంబర్19: సుప్రిం కోర్టు ఆదేశానుసారం ఈనెల 28న గద్వాల కోర్టు ఆవర ణలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుషా పేర్కొన్నారు. గురువారం కోర్టు ఆవరణలో లోక్‌అదాలత్ నిర్వ హణపై పోలీస్ అధికారులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. రాజీ కాద గి కేసుల పరిష్కారానికి కక్షిదారులతో మాట్లాడి వారికి లోక్ అదాలత్ సేవలపై అవగా హన కల్పించాలని చెప్పారు. కోర్టులు, ఠాణాల చుట్టూ తిరగడంతో సమయం, డబ్బు వృథా చేసు కోకుండా జాతీయ లోక్ అదాలత్ సేవలను కక్షిదారులు వినియో గించుకొని ప్రశాంతమైన జీవనం గడిపేందుకు ముందుకు రావాలని చెప్పారు. సమా వేశంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంటా కవి తాదేవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి హెచ్ పూజిత, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఉద య్‌నాయక్, డీఎస్పీ సత్యనారాయణ, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుషా

క్రమశిక్షణ, పట్టుదలతోనే ఉన్నత శిఖరాలు

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 19: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతోనే లక్ష్యాన్ని ఎంచుకొని చదివితే ఉన్నత శిఖరాలను అధిరో హిం చవచ్చని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి రవికుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మైనార్టీ బాలికల జూనియర్ కళాశాలలో లోక్ అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినులకు చట్టాలపై అవగా హన సదస్సు నిర్వ హించారు. సదస్సుకు జడ్జి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు విద్య తోపాటు దేశ భక్తి, సేవ భావం అలవర్చుకోవాలని సూచించారు. హక్కుల తోపాటు బాధ్యతలను నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజహితమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. పిల్లలను సన్మార్గంలో నడి పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపా ధ్యాయులపై ఉందన్నారు. చిన్ననాటి నుంచే చట్టాలపై అవగా హన కలిగి ఉండాలన్నారు. అదేవి ధంగా పలు పురు న్యాయవాదులు మహిళా చట్టాలు, సైబర్ నేరాలు, వినియోగదారుల చట్టం తదితరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్ ఉత్తరయ్య, సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్, న్యాయవాద సంఘం వైస్ ప్రెసి డెంట్ కృష్ణయ్య, న్యాయవాది నరేందర్‌బాబు, కళాశాల ప్రధానాచార్యులు హవిలారాణి, ప్రిన్సిపాల్ శ్రీధర్, అధ్యాపకులు, విద్యార్థినులు, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న జడ్జి రవికుమార్

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

గట్టు, సెప్టెంబర్ 19: గ్రామస్వరాజ్యం 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని రాయాపురం పాఠశాలలో 'గురువందనం పేరిట' గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపా ధ్యాయులు, పీడీ, ఎస్‌వోలు నల్లా రెడ్డి, కృష్ణయ్య, కృష్ణమూర్తి, అశ్విని, గుంటి గోపిలత, లతా రెడ్డి, మహేశ్వరి, జ్యోతి, అలివేలమ్మ, శిరీషను సన్మానించారు. కార్యక్రమంలో నడిగడ్డ తెలంగాణ ఫోరం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్, గ్రామస్వరాజ్యం అధ్యక్షుడు రాజుసాగర్ తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, సెప్టెంబర్ 19: మండలంలోని పొల్కెపహాడ్ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యా యుడు ఈశ్వరాచారి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. గురువారం ఆయనను పాఠశాల ఆవరణలో తపస్ ఉపాధ్యాయ సంఘ నాయకులు శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కేశవులు, మీడియా కన్వీనర్ శశివర్ధన్, ఉపాధ్యాయులు సాంబ శివుడు, కవిత, శంకర్ తదితరులు ఉన్నారు.

సన్మానం పొందిన ఉపాధ్యాయులు

ఈశ్వరాచారిని సన్మానిస్తున్న నాయకులు

ఉత్తమ క్రీడాకారులుగా రాణించాలి

గద్వాలటౌన్, సెప్టెంబర్ 19: ఉత్తమ క్రీడాకారులుగా రాణించాలని డీవైఎస్‌వో బీఎస్ ఆనంద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో గురువారం 68వ స్కూల్ ఫెడ రేషన్ ఆధ్వర్యంలో తైక్వాండో పోటీలను నిర్వహించారు. అండర్-14, అండర్-17, 19 స్థాయిలో బాల బాలికలకు పోటీలు నిర్వహించారు. పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారం భించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చదువుతోపాటు క్రీడలు ముఖ్యమన్నారు. క్రీడల్లో రాణిం చడంతో భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరో హించే అవకాశం ఉందన్నారు. ఈనెల 30న నిర్వహించే జనరల్ లెవల్ పోటీల్లో మంచి ప్రదర్శన కనబరిచి రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ జీఎఫ్ సెక్రటరీ జితేందర్, కన్వీనర్ కృష్ణయ్య, పీడీ నర్సింహరాజు, తైక్వాండో మాస్టర్ శ్రీహరి పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలి

పాన్‌గల్, సెప్టెంబర్ 19: ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో ఆటల్లో రాణించాలని క్రీడల జిల్లా అధికారి సుధీర్ రెడ్డి, స్కూల్‌గేమ్స్ ఫెడ రేషన్ జిల్లా అధికారి సురేందర్ రెడ్డి, ఎంపీడీవో గోపాల్ రెడ్డిఅన్నారు. గురువారం మండలకేంద్రంలో మండలస్థాయి అండర్-14 క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆటలు ఆడడం ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం, జ్ఞాపక శక్తి పెరుగు తుందని తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజ మేనని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగానికి అధిక నిధులు కేటా యించి క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీనివాసులు, హెచ్‌ఎంలు నరేందర్, విజయలక్ష్మి, ఎంపీటీసీ హైమావతి, నాయకులు రాముయాదవ్, బ్రహ్మం, విద్యార్థులు పాల్గొన్నారు.

అండర్-14, 17 ఫుట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక

గద్వాల రూరల్, సెప్టెంబర్ 19: పట్ట ణంలోని ఇండోర్ స్టేడియంలో గురువారం 68వ ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో అండర్-14, 17 విభాగాల్లో బాల బాలికలకు ఫుట్‌బాల్ సెలక్షన్స్ నిర్వ హించారు. జిల్లాలోని అన్ని మండ లాల నుంచి బాల బాలికలు పాల్గొన్నారు. ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి జితేందర్ క్రీడాకారులను పరిచయం చేసుకుని ఎంపిక పోటీలు ప్రారం భించారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన వారిని జిల్లా స్థాయి నుంచి జోనల్ స్థాయికి ఎంపిక చేయడం జరుగు తుందన్నారు. ఆయా విభాగంలో 62 మందిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఈటీలు హైమావతి, ఆనంద్, సుహాసిని, స్రవంతి, మోహన మురళి, గౌరి, కరాటే మాస్టర్ శ్రీహరి పాల్గొన్నారు.

జోనల్ లెవల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జిల్లా కార్యదర్శి

పాన్‌గల్‌లో పోటీలు ప్రారంభిస్తున్న అధికారులు

3నుంచి సప్లిమెంటరీ పరీక్షలు

గద్వాలటౌన్, సెప్టెంబర్ 19: అక్టోబర్ 3నుంచి 9వ తేదీ వరకు జిల్లా సార్వత్రిక విద్యాపీఠం పదో తరగతి, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వ హించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు, మధ్యాహ్నం 2:30గంటల నుంచి 5:30గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. అలాగే ప్రాక్టికల్స్ అక్టోబర్ 16వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రాక్టికల్స్‌ను మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వ హించడం జరుగు తుందన్న విషయాన్ని విద్యార్థులు గుర్తించాలన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షలకు హాజరవ్వాలని సూచించారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

పౌష్టికాహార వారోత్సవాల్లో పాల్గొన్న అధికారులు

అయిజ, సెప్టెంబర్ 19 : గర్భిణులు, బాలింతలకు పౌష్టికా హారం తోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సీడీపీవో నాగరాణి అన్నారు. మండలంలోని మేడి కొండలో గురువారం పోషణ మాసోత్సవంలో భాగంగా పౌష్టికా హరంపై అవగా హన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంక టేశ్వరమ్మ, హెచ్‌ఎంలు తిమ్మారెడ్డి, రాజ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం తనిఖీ

సిబ్బందితో మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో కాంతమ్మ

నమస్తే ఎఫెక్ట్

ఉండవెల్లి, సెప్టెంబర్ 19 : ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగులు సరిగా విధులకు హాజరుకావడం లేదని ఈ నెల 7వ తేదీన 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'చిక్కరు దొరకరు' అనే కథనం ప్రచురిత మైంది. ఈ కథనానికి జెడ్పీ సీఈవో కాంతమ్మ స్పందించి గురువారం ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. వివిధ పనులపై కార్యాల యానికి ప్రజలు వస్తే ఉద్యోగులు అందుబా టులో లేకపోతే ఎలాగని ప్రశ్నించారు. ఇకపై నిర్లక్ష్యం చేస్తేచర్యలు తప్పవని హెచ్చరించారు.

కానిస్టేబుల్ పార్థివదేహానికి నివాళి

కేటీదొడ్డి, సెప్టెంబర్ 19: నాగార్జున సాగర్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కేటీదొడ్డి పీఎస్ మహిళా కాని స్టేబుల్ శ్రావణి పార్థివ దేహాన్ని ఆమె సొంత గ్రామం యాపర్లకు తీసుకరావడంతో ఎస్సై శ్రీనివాస్ తోపాటు సిబ్బంది పూలమాల వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా శ్రావణి కుటుంబ సభ్యులకు రూ.20వేల ఆర్థిక సాయం చేశారు. హెడ్‌కానిస్టే బుల్ రంజిత్ ఉన్నారు.

ఫైనాన్షియల్ లిటరసీపై అవగాహన

గోపాల్‌పేట, సెప్టెంబర్ 19: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం నాబార్డ్ సంస్థ హైదరా బాద్ అధికారులతో ఫైనాన్సియల్ లిటరసీ అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థకు చెందిన డీడీ మనో హర్‌రెడ్డి, స్థానిక ఏపీజీవీబీ మేనేజర్ శ్రీనివాసులు, ఫైనాన్సియల్ లిటరసీ కౌన్సిలర్ సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పొదుపు చేయడం అలవర్చుకోవాలని, బ్యాంక్ సేవింగ్ అకౌంట్ సేవలు ఉచితంగా పొందే అవకాశం ఉందన్నారు. అవసరాలు, ఆపద సమయంలో డబ్బు ఆవ శ్యకత, స్మార్ట్‌ఫోన్ ద్వారా సైబర్ నేరాల గురించి వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రమాకాంత్, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భీమా కాల్వకు సాగునీటి విడుదల

పాన్‌గల్, సెప్టెంబర్ 19: భీమా-27 ప్యాకేజికి ఎక్సై జ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు సాగునీటిని విడుదల చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోతకు గురైన కాల్వలకు మరమ్మతులు చేపట్టడంతో మండలంలోని మల్లా యిపల్లి, మాందాపూర్, కొత్తపేట, జమ్మాపూర్ మీదుగా సాగు నీరు పరుగులు తీస్తోంది. సాగునీటి విడుదలతో ఆయా గ్రామాల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

బడిబయటి పిల్లలపై దృష్టిసారించాలి

కేటీదొడ్డి, సెప్టెంబర్ 19: బడిబయటి పిల్లలపై ఉపా ధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి బడికి వచ్చేం దుకు కృషిచేయాలని మండల నోడల్ అధికారి వెంక టేశ్వర్‌రావు సూచించారు. మండలంలోని కుచినేర్ల, సుల్తా న్‌పురం పాఠశాలలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బోధిస్తున్న విధానంపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం, హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నర్సిం హులు, సీఆర్పీ శివరాజ్ పాల్గొన్నారు.